**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamlavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,** **విజయవాడ,**

గౌరవ ముఖ్యమంత్రి, **తేదీ : 14 అక్టోబర్, 2020.**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,

వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న గెస్ట్ అధ్యాపకుల వేతనాలు 2017-18, 2018-19, 2019-20 చెల్లింపు కోరుతూ...**

రాష్ట్రంలో 471 ప్రభుత్వ కళాశాలల్లో 1100 మంది గెస్ట్ అధ్యాపకులు 7 సంవత్సరాల నుండి పని చేస్తున్నారు. అయితే గత 3 సంవత్సరాల నుండి, 2017, 18, 19 సంవత్సరాల జీతాలు వీరికి చెల్లించలేదు. కొంత ఆలస్యమైనా ప్రభుత్వం చెల్లిస్తుందన్న ఆశతో వీరు పని చేస్తూ వచ్చారు. స్థానిక కాలేజీలు తమ వద్దనున్న కొద్దిపాటి నిధులతో అరకొర వేతనాలిచ్చి వీరితో పనిచేయిస్తూ వచ్చారు. మూడు సంవత్సరాలకు సంబంధించిన వేతనాల వివరాలు కంప్యూటర్ ఫైనాన్స్ ఫైల్ నెం.119782 డిపార్ట్‌మెంట్ వద్ద పెండింగులో ఉన్నది. ప్రభుత్వ కాలేజీల్లో పని చేసే ఈ గెస్ట్ అధ్యాపకుల్ని కనీసం ఈ విద్యా సంవత్సరం నుండైనా కాంట్రాక్టు బేసిస్ మీద పని చేసే విధంగా మార్చమని వారు కోరుతున్నారు. అవర్లీ బేసిస్ మీద కాకుండా సంవత్సరం పొడుగునా పనిచేసే కాంట్రాక్టు అధ్యాపకులుగా పరిగణించి వేతనాలు నిర్ణయించమని కోరుతున్నారు. వీరి న్యాయమైన సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతున్నాము.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి